మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

25.2.2025
మంగళవారం Tuesday
సంపుటి (Volume): 09
సంచిక (Issue) : 314
పేజీలు : 8
Pages : 8
Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## పాక్‌తో ఆటంటే.. 'విరాట్' రూపమే




02

# కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా బీజేపీ మోకాలడ్డు



## బీఆర్ఎస్‌ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోంది

- చీకటి ఒప్పందాలు చేసుకొని డ్రామాలడుతున్నారు
- కారు రేసు విషయంలో ఈడీ ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును విదేశాల నుంచి రప్పించడం బండి సంజయ్ శాఖ పనే కదా?
- ఎమ్మెల్సీ ప్రచారంలో సీఎం రేవంత్ విమర్శలు


"కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్‌ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. కాగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు."

**కరీంనగర్, జనతా న్యూస్:** ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు

మిగతా 2 లో

# మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ



03

# ఎస్ఎల్‌బీసీలోకి ఉత్తరాఖండ్ రెస్క్యూ టీం

రంగంలోకి 2023లో ఉత్తరాఖండ్ టన్నెల్ కూలిన సందర్భంలో బాధితులను కాపాడిన రెస్క్యూ ఆపరేషన్ సభ్యులు
రక్షణ చర్యలను పరిశీలిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



03

ఎస్ఎల్ బీసీ టన్నెల్ టన్నెల్‌లో చిక్కుకుపోయిన 8 మందిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి మరీ సహాయక చర్యలు చేపడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఆ 8 మంది ఆచూకీని కనుగొనేందుకు సహాయక సిబ్బంది శ్రమిస్తున్నాయి.




## బీఆర్ఎస్ ఓటు ఎవరికో బహిర్గతం చేయాలి

- పోటీకి నిలపడనివారే ఎలా ప్రశ్నిస్తారు
- నరేందర్‌రెడ్డి ప్రభుత్వానికి వారధిగా ఉంటాడు

02

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి


ముగిసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం
నీటి అవసరాలపై సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ

నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల కింద రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని నీటి అవసరాలపై ఓ నిర్ణయానికి రావాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ సూచించారు. రెండు రాష్ట్రాల సంబంధిత చీఫ్ ఇంజనీర్లు మంగళవారం సమావేశమై ఓ అభిప్రాయానికి రావాలని పేర్కొన్నారు. ఆ తర్వాత బుధవారం కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశమై నీటి విడుదల విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



02

## మూడు రోజులపాటు వైన్స్ బంద్




02

25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు క్లోజ్

## ఉద్యోగులకు సాధారణ సెలవు



02

ఎన్నికల వేళ రిటర్నింగ్ అధికారి కీలక ఆదేశాలు

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




- మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు
- అదే రోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు



- ఒక పక్క ప్రమాదం జరిగితే... ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్
- మాజీ మంత్రి కేటీఆర్

# మానసిక క్షోభలో ఉద్యోగులు



03

- మీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు
- ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఓట్లు ఎలా అడుగుతారు
- సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

# ఎమ్మెల్యే కోటా ఎన్నికల షెడ్యూల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెందీ.. ఏపీలో కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల ఎన్నికలకు ఈసీ షెడ్యూల్‌ను ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. 11వ తేదీన స్క్రుటినీ ఉంటుంది. మార్చి 13వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువునిచ్చారు. ఇక మార్చి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడతారు. మార్చి 24వ తేదీలోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# మేడిగడ్డ అంశంపై తీర్పు రిజర్వు

**హైదరాబాద్, ఫిబ్రవరి24 :** మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరపు అడ్వకేట్. అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా.. పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది.

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 :** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

# ఉద్యోగులకు సాధారణ సెలవు

**ఎన్నికల వేళ రిటర్నింగ్ అధికారి కీలక ఆదేశాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** తెలంగాణలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో.. ఈ నెల 27న .. మెదక్ –నిజామాబాద్ –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగుల కోసం రిటర్నింగ్ అధికారి కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని ఆదేశాలలో వెల్లడించారు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు స్కెతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి ఇవ్వాలని, ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పనిచేస్తున్న వారికి వెసులుబాటు ఇవ్వాలని కూడా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పమేలా సత్పతి కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా.. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు చేయాలని ఆదేశించారు. డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.అయితే.. ముఖ్యంగా.. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ.. తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి కీలక ఆదేశాలు జారీ చేశారు. దీని కోసం ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 :** ఎంతగానో ఎదురు చూస్తున్న సమయం రైతులకు రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం నిధులను మంజూరు చేశారు. ఈ పథకం కింద 19వ విడత పీఎం కిసాన్ నిధులను మోడీ బీహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. తాజాగా విడుదల చేసిన రూ.22వేల కోట్లతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రూ.6000 చొప్పున అందుకుంటున్నారు. ఈ మొత్తం ఒకేసారి కాకుండా మూడు సామాన వాయిదాలలో రూ.2000 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది కేంద్రం. ఈ పీఎం కిసాన్ 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించింది. ఇప్పటివరకు 11 కోట్లమంది రైతులకు 18 వాయిదాల్లో రూ.3.46లక్షల కోట్లు అందజేసింది.

# కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా బీజేపీ మోకాలడ్డు

మొదటి పేజీ తరువాయి

తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్‌రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. పట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్‌ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. కాగితాలు ఇచ్చి డ్రామాలు



చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్‌గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు. కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

# బీఆర్ఎస్ ఓటు ఎవరికో బహిర్గతం చేయాలి



**నిజామాబాద్, ఫిబ్రవరి 24:** ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. “నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి” అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. ‘బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలదన్నారు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. 9 మాసాల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. బీజేపీ కేంద్ర మంత్రులు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలని మహేష్ కుమార్ కోరారు.

# ఎల్ఎల్‌బీసీలోకి ఉత్తరాఖండ్ ఆపరేషన్ బృందం

- **రంగంలోకి 2023లో ఉత్తరాఖండ్ టన్నెల్ కూలిన సందర్భంలో బాధితులను కాపాడిన రెస్క్యూ బృందం సభ్యులు**
- **రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** నాగర్‌కర్నూల్‌లోని శ్రీశైలం ఎడమ గట్టు కాలవ సొరంగం పైకప్పు కూలడంతో చిక్కుకుపోయిన ఎనిమిది మందిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తోంది. ఘటన జరిగి ఇప్పటికే 48 గంటల కావస్తుండటంతో సొరంగంలోపల చిక్కుకుపోయిన వారిని చేరుకునేందుకు ఆర్మీ, జాతీయ విపత్తు నిర్వహణ బృందం, నేవీ కమాండోలు, రాష్ట్ర అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, 2023లో ఉత్తరాఖండ్ టెన్నెల్ కూలిన సందర్భంలో బాధితులను కాపాడిన బృందం సభ్యులు తాజాగా రంగంలోకి దిగారు. అప్పటి రెస్క్యూ ఆపరేషన్ బృందంలోని ఆరుగురు సభ్యులు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సుమారు 13 కిలోమీటర్ల లోపలున్న పైకప్పు కూలడంతో ఎనిమిది మంది అక్కడ చిక్కుకుపోయారు. సొరంగంలో చిక్కుకుపోయన వారిలో నలుగురు కార్మికులు కాగా మిగతా వారు కన్స్ట్రక్షన్ సంస్థ సిబ్బంది. ప్రస్తుతం రెస్క్యూ బృందాలు పైకప్పు కూలిన భాగానికి 100 మీటర్ల దూరంలో ఉన్నాయి. అయితే, అక్కడ భారీగా పేరుకుపోయిన నీరు, చెల్లాచెదురుగా పడిపోయిన ఇనుప రాడ్లు, ఇతర పరికరాల కారణంగా లోపలున్న వారిని చేరుకోవడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. రబ్బర్ ట్యూబులు, చెక్కల బల్లల సాయంతో బాధితులను చేరుకునేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. సొరంగం గోడలకు ఏర్పడిన పగుళ్ల నుంచి నీరు లోపలికి వస్తోందని కూడా సిబ్బంది తెలిపారు. నీటిని బయటకు తోడేసేందుకు అదనపు పరికరాలు అవసరమని పేర్కొన్నారు. సొరంగంపై భాగంలో రాళ్లు కదులుతున్న శబ్దాలు ఇంకా వినిపిస్తుండటంతో అక్కడి పరిస్థితి ఇంకా అస్థిరంగా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు రక్షణ చర్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసిన సొరంగం లోపలి పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల గురించి కూడా వాకబు చేశారు. మరోవైపు, సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా, గత రాత్రంతా తాను సొరంగంలోని సహాయక చర్యల గురించి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సహాయక చర్యలకు అడ్డంకిగా మారిన నీటిని బయటకు తోడేసేందుకు, లోపలున్న వారికి ఆక్సీజన్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా, లోపలున్న వారిని చేరుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై కూడా దృష్టి పెట్టినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.

# 1600 కోట్ల ఆమ్జెన్ పెట్టుబడులు

**న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం**

**బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు**



**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు. 2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా %వి%200 మిలియన్లు (దాదాపు రూ. 1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.

# మానసిక క్షోభలో ఉద్యోగులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షా న తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అ న్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలిరావాలని, కళాశాలలు మూసేసి.. సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు.. ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు. మీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి. అదే విధంగా.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఖఖీఅ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.' అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.



# మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్–పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

- ఒక పక్క ప్రమాదం జరిగితే... ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్
- మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్థనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** ఎస్ఎల్‌బీసీ ప్రమాద స్థలి దోమలపెంటకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదని.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తూప్రాన్ రైలు ప్రమాదంలో స్కూల్ విద్యార్థులు చనిపోతే కేసీఆర్ కనీసం వెళ్లి పరామర్శించలేదని విమర్శించారు. మీరు చేయని పనులు మేము చేస్తున్నామని.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. ఆపదలో ఉన్నవారికి మనోధైర్యం ఇవ్వాలని, సురక్షితంగా తీసుకురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని.. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని.. ఆ తర్వాత బీఆర్ఎస్ వాళ్ల సంగతి చెబుతామన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) ఎస్‌ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేసిందని, మేము దాన్ని పూర్తి చేయాలని భావిస్తే ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందులో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. సొరంగం గురించి, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదన్నారు. పదేళ్లు సొరంగాన్ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని.. కాళేశ్వరంలో చిన్న చిన్న సొరంగం పనులకు ఎంతో మంది చనిపోయారని, కాళేశ్వరంలో చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఏమైనా రెస్క్యూలు చేశారా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.



# 43 శైవక్షేత్రాలకు 3000 ప్రత్యేక బస్సులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు వెళ్లేందుకు 43 శైవక్షేత్రాలకు 3,000 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ ప్రత్యేక బస్సులు ఫిబ్రవరి 24 నుంచి ఫిబ్రవరి 28 వరకూ అందుబాటులో ఉంటాయని భక్తులకు తీపి కబురు చెప్పింది. శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలకు 171, కాళేశ్వరానికి 80, కొమురవెల్లికి 51 బస్సులతోపాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప ఆలయాలకు సైతం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లాలనుకునే భక్తులకు ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేబీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ ప్రాంతాల్లో బస్సులు అందుబాటులో ఉంటాయని టీజీఎస్?ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక బస్సుల టికెట్ ధరలను 50 శాతం వరకూ పెంచినట్లు ఆయన వెల్లడించారు. అయితే సాధారణ సర్వీసుల టికెట్ ఛార్జీలలో ఎలాంటి మార్పులు చేయలేదని సజ్జనార్ పేర్కొన్నారు. మరోవైపు ఏడుపాయలకు వెళ్లే ప్రత్యేక బస్సులకు సవరించిన ఛార్జీలు ఫిబ్రవరి 26– 28 మధ్య వర్తిస్తాయని ఆయన తెలిపారు. గత శివరాత్రి కంటే ఈసారి ఆర్టీసీ యాజమాన్యం 809 అదనపు ప్రత్యేక బస్సులను నడుపుతోందని చెప్పుకొచ్చారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక సేవలను ఉపయోగించి దేవాలయాలకు సురక్షితంగా వెళ్లి దర్శనం చేసుకోవాలని సజ్జనార్ ఆకాంక్షించారు. అయితే మహాశివరాత్రి ప్రత్యేక బస్సులలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం అమలులో ఉంటుందని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. వెబ్‌సైట్‌లో బస్ టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చని చెప్పారు. మహా శివరాత్రి ప్రత్యేక బస్సుల గురించి మరిన్ని వివరాల కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సజ్జనార్ సూచించారు.

# రైతుల కష్టాలు చూస్తుంటే బాధేస్తుంది

- రైతు కష్టాలపై కాంగ్రెస్ మొద్దు నిద్ర
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** రాష్ట్రంలో రైతుల కష్టాలు చూస్తుంటే బాధ కలుగుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసులు టోకెన్లు జారీ చేస్తే.. నేడు జగిత్యాలలో రైతులు పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు క్యూలో పెట్టిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని రైతుల కన్నీళ్ల కడగండ్లను కాంగ్రెస్ సర్కార్ పునరావృతం చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రైతే రాజుగా ఉన్న తెలంగాణలో రైతన్నను నట్టేట ముంచి, నడి రోడ్డు మీదకు తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. యూరియా కోసం రైతులు మండుటెండల్లో తంటాలు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్ అని దగా చేసి, రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ పేరుతో మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను కంట నీరు పెట్టిస్తున్నరని అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.




# కుంభమేళా నుంచి తిరిగి వస్తుండగా..

- వారణాసి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- సంగారెడ్డికి చెందిన ముగ్గురు మృతి



**వారణాసి/సంగారెడ్డి,ఫిబ్రవరి24 :** ఉత్తరప్రదేశ్ వారణాసి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో జహీరాబాద్ నీటి పారుదల శాఖ డీఈ వెంకటరామిరెడ్డి (46), ఆయన భార్య విలాసిని (40), మల్గికి చెందిన కారు డ్రైవర్ మల్లారెడ్డి (42) ఉన్నారు. ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో రోడ్డు పక్కన నిల్చున్న టిప్పర్ వాహనాన్ని కారు ఢీకొట్టడంతో వెంకటరామిరెడ్డి, విలాసిని, డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులు వెంకటరామిరెడ్డి స్వస్థలం న్యాల్‌కల్ మండలం మామిడిగి కాగా, సంగారెడ్డిలో స్థిర నివాసం ఉంటున్నారు.

**సీఎం సంతాపం :** వారణాసిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా వాసులు మృతి చెందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

# 2 రోజులు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణంగానే నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో సాధారణాన్ని మించి రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. గాలి అనిశ్చితి వల్ల ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టాయని రాగల రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఒక డిగ్రీ మేర తగ్గే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. గాలి అనిశ్చితి కారణంగా ఒకరోజు ఉత్తర తెలంగాణలో, మరోరోజు దక్షిణ తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వివరించారు. ఈ మేరకు తెలంగాణ వాతావరణ పరిస్థితిపై ఆయన వివరాలను వెల్లడించారు.



# యుద్ధాలతో పాఠాలు నేర్పని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పుతోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా.. ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్ఘాన్‌లో పాగా వేసి చేయి కాల్చుకుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యంతో మొదలయ్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది. 1979 డిసెంబర్‌లో అఫ్ఘానిస్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్ర మించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్ర రాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అం దుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికం గా అంతగా శక్తిమం తం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్ల నే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐ క్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరా జ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.

# మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

**భోపాల్, ఫిబ్రవరి 24:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ



మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబ డుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కసమ్మిట్‌కి 60 దేశాలకు చెందిన పారిశ్రా మికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ప్రచారాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ నెల 27న తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే తేదీతో పాటు మరో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈనెల 25 నుంచి 27 వరకు వైన్ షాప్స్ క్లోజ్ అవుతాయని ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వైన్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా మూసివేయనున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ సిటీ శివారులు మద్యం షాపులు పూర్తి బంద్ అవనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ రెండింటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏడు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మద్యం షాపులను మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో మద్యం షాపులు మూతపడతాయి. యాదాద్రి జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు.

# ప్రైవేటు బస్సు దగ్ధం.. తప్పిన ప్రమాదం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24:** మిర్యాలగూడ ఘటన మరవకముందే సోమవారం మరో బస్సు ప్రమాదం సంభవించింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మల్లెబోయిన్పల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా వెనక టైరు పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు పెట్టారు. ప్రమాద సమయంలో మ్నెత్తం 40మంది ప్రయాణికులు ఉండగా.. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో బొలెరో, ద్విచక్రవాహనం ఢీకొని ఓ విద్యార్థి మృతిచెందగా.. ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. బుడమోర్సు గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి మురళి పని నిమిత్తం వెళ్తుండగా వేగంగా వచ్చిన బొలెరో అతన్ని ఢీకొట్టింది. దీంతో విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# ఆనందమే అసలు సిసలు ఐశ్వర్యం!

**తిరుమల, ఫిబ్రవరి 24:** సంతోషంగా ఉండటమనేది ఎంతో అవసరం. ఎంత సంపాదించానే దానికన్నా మనం ఎంత సంతోషంగా ఉన్నామన్నదే ముఖ్యం. మనం ఎంత సంపాదించామనే దానిపై ఇది ఆధారపడి ఉండదు. సంతోషమన్నది మన మానసిక ప్రవర్తనను బట్టి ఉంటుంది. మనస్సులో ఆనందంగా ఉండాలన్న సంకల్పం ఉంటే అందుకు అడుగు పడుతుంది. ప్రతి విషయానికి ఆందోళన చెందితే...డబ్బు, స్వార్థం కోసం తంటాలు పడితే ఆనందం ఆవిరైపోయింది. ఎన్ని ఆధునిక పరికరాలు మన వద్ద ఉన్నాయనే దానిపైనా ఉండదు. అవసరాన్ని బట్టి భారమైన విషయాల్ని తేలిగ్గా భావించాలి. జీవితంలో చేసిన తప్పులన్నీ క్షమించేయాలి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగవులు మానాలి. మనం మానవ మాత్రులమని గుర్తించాలి. బాధ కలిగించే సంఘటనలు జీవితంలో ఎన్నో జరుగుతాయి. పగలు, ప్రతీకారాలు సంతోషాన్నివ్వవు. పగ అంటే తలపై ఎంతో భారంతో ఒక కొండ పైకి ఎక్కుతున్నట్టే! బరువంతా దింపుకొంటే కొండ ఎక్కడం తేలిక. అవసరాన్ని బట్టి మన డబ్బు, శారీరక శ్రమ, మానసిక శ్రమ, మన సమయాన్ని ఇతరులకివ్వాలి. ఇతరుల విజయం, సంతోషం కోసం పాటుపడాలి. అనాథలకు సేవ చేయడంలో సంతోషం దాగి ఉంటుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడు పడవోయ్... అన్న గురజాడ మాటలను చేతల్లో చూపెడితే సంతోషం జాడ తెలుస్తుంది. ఇతరులు సంతోషం కోసం చెట్టు ఫలాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం ఆవు పాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం నది నీరిస్తూ ప్రవహిస్తుంది. అందుకే, ఇతరులు సంతోషం కోసం కొంతైనా మనిషన్నవాడు కృషిచేయాలి. అప్పుడే మానవ జన్మకు సార్థకత కలుగుతుంది.

# కుంభమేళాపై వక్రబుద్ధి


## తప్పుడు కథనాల పై అధికారుల చర్యలు

## 140 సోషల్ మీడియా అకౌంట్స్ సీజ్

**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 24:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరో రెండు రోజుల్లో ముగియనుంది. 45 రోజుల పాటూ సాగే ఈ కుంభమేళాలో ఇప్పటికే 60 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే, మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కొందరు దీనిపైనా దురుద్దేశ్య పూర్వక కథనాలు ప్రసారం చేపట్టారు. దీంతో వీటిపై అధికారులు చర్యలు చేపట్టారు. మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేసిన 140 సోషల్ మీడియా అకౌంట్స్‌పై కేసు నమోదు చేసినట్లు మహాకుంభ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైభవ్ కృష్ణ వెల్లడించారు. ఆయా సోషల్ మీడియా ఖాతాలపై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఇక ఈ మహాకుంభమేళా ముగింపు రోజు ఫిబ్రవరి 26న జరగనున్న మహాశివరాత్రి పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆరోజు పెద్ద సంఖ్యలో జనం ప్రయాగ్‌రాజ్‌కు వస్తారని అంచనా వేసినట్లు చెప్పారు. ఈ మేరకు మహాకుంభ్ ప్రాంతంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంత మంది యాత్రికులు వచ్చినా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ఈ మహాకుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ కుంభమేళా ముగియనుంది.



# ఆదిత్య మెడికల్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే




**మేడ్చల్, ఫిబ్రవరి 24:** మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్ వద్ద ఆదిత్య మెడికల్ అకాడమీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాంకు సాధించడానికి మెడికల్ అకాడమీల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు మంచి కోచింగ్ ఇచ్చి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, భాను గౌడ్, హేమ, రాబిన్సన్, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, జంపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ వేకువజామున.. విరుచుకుపడిన దొంగలు

**భారీ దోపిడీ తో ఉలిక్కి పడిన హుజురాబాద్**

**70 తులాల బంగారం, రూ.7 లక్షల నగదు దోచుకెళ్లిన దొంగలు**

**సంచలనం రేపిన దోపిడీ..**

**భయభ్రాంతులైన ప్రజలు**

**పోలీసులకు సవాల్ గా మారిన దోపిడీ**





(కోరెం సుధాకర్ రెడ్డి, జనతా న్యూస్, హుజురాబాద్)

పట్టణవాసులు గాఢ నిద్రలో ఉన్న వేళ.. ప్రశాంతంగా తెల్లవారుతున్న సమయాన.. హుజూరాబాద్లో దొంగలు బీభత్సం సృష్టించారు. పట్టణం నడిబొడ్డున నిత్య జనావాస ప్రాంతంగా ఉండే ప్రతాప వాడలో సోమవారం వేకువజామున ఓ ఇంట్లోకి చొరబడిన దొంగలు కత్తులతో కుటుంబ సభ్యులను బెదిరించి 70 తులాల బంగారం రూ. 7 లక్షల నగదు దోచుకెళ్ళడం సంచలనం రేపుతోంది. ప్రతాప రాఘవరెడ్డి అనే వ్యక్తి స్థానికంగా సుపరిచితుడు. బస్టాండు వద్ద సత్యనారాయణ స్వీట్ హౌస్ నిర్వహిస్తున్నారు. అలాగే వ్యవసాయం కూడా చేస్తుంటాడు. సోమవారం మోటార్ నిండి నీళ్లు ఓవర్ ఫ్లో అయి పోతున్న విషయాన్ని గమనించిన రాఘవరెడ్డి భార్య తలుపుతీసి మోటార్ స్విచ్ బంద్ చేసింది. దీంతో ఒక్కసారిగా దొంగలు కత్తులతో ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవరెడ్డితో పాటు అతని భార్యను కత్తులతో బెదిరించి రూ. 70 తులాల బంగారం, రూ. 7 లక్షల నగదు దోచుకెళ్లారు. దొంగల దాడిలో రాఘవరెడ్డి భార్య చేతికి గాయాలయ్యాయి. కాగా ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేపింది. రాఘవరెడ్డి ఇంట్లో దొంగతనం వార్త స్థానిక సోషల్ మీడియాలో వైరల్గా మారింది. పెద్ద ఎత్తున పలువురు రాఘవరెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. స్థానిక సి ఐ తిరుమల గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసారు. దోపిడీ తీరును అడిగి తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్ ను రప్పించి విచారణ ప్రారంభించారు. ఫోరెన్సిక్ టీమ్ ను రంగంలోకి దింపారు. దొంగలు కావాలని మోటార్ ఆన్ చేసి ట్యాంక్ నిండితే.. ఇంట్లో వాళ్ళు తలుపులు తీస్తారని భావించినట్లు తెలుస్తోంది.

## ప్రొఫెషనల్స్ పనేనా?

హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడలో సోమవారం వేకువజామున జరిగిన దోపిడీ ఘటన ప్రొఫెషనల్స్ చేసారా? లేక లోకల్ దొంగల పని అయిఉంటుందా? అనేది చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున నగదు, బంగారం దొంగలు ఎత్తుకెళ్ళడం ఇదే ప్రథమం. సుమారు పదిహేనేళ్లక్రితం హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో అప్పుడు నివాసముండే విష్ణుదాసు శ్రవణ్ ఇంట్లోనూ ఇదే తరహా ఘటన జరిగింది. సుమారు 30 ఏళ్ల క్రితం కాకతీయ కాలనీలో డా నాగలింగం ఇంట్లోనూ ఇలాంటి దోపిడీ జరిగింది. చాలా రోజుల తర్వాత ఇలాంటి ఘటన జరగడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐతే అంత డబ్బు, బంగారం ఇంట్లో ఎందుకు పెట్టుకున్నారు? బ్యాంకులో లాకర్లో ఎందుకు పెట్టుకోలేదు? ఆ ఇంట్లో డబ్బులు ఉన్న విషయాన్ని స్పష్ఠంగా ఎలా దొంగలు గుర్తించారు. జనావాసాల ప్రాంతంలో దొంగలు దోపిడీ చేసిన తర్వాత తప్పించుకునేందుకు అవకాశం తక్కువగా తుంటుంది. అయినప్పటికీ.. దొంగలు ధైర్యం చేసి రావడం దోపిడీ తీవ్రతను, దొంగలకు భయం లేదన్న విషయాన్ని సూచిస్తోంది. గతంలో తాళాలు వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు దొంగతనం కోసం ఎంపిక చేసుకునేవారు. కానీ మారణాయుధాలతో దొంగలు దాడి చేయడం చూస్తుంటే.. అడ్డు వచ్చిన వారిని అవసరమైతే చంపేందుకు కూడా వెనుకాడరని భావిస్తున్నారు.

### పోలీసు నిఘా తగ్గిందా?

గతంలో హుజురాబాద్ పట్టణంలో పోలీసు వాహనం రాత్రి 1 నుండి 3 గంటల మధ్య అన్ని వీధుల్లో సైరన్ కొట్టుకుంటూ తిరిగేవి. కానీ ఇటీవల పోలీసు వాహనాలు పెట్రోలింగ్ సక్రమంగా చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తాళాలు'వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు తరచుగా జరుగుతాయి. కానీ చిన్నమొత్తంలో నగదు, తక్కువ విలువైన వస్తువులు పోతే పోలీసు కేసు నమోదుకు ఫిర్యాదుదారులు ఆసక్తి చూపడం లేదు. ఈ చిన్న దొంగతనాల్లో లోకల్ దొంగల ప్రమేయమే ఉంటుందనే అద్దేశమూ ఉంది. కాగా తాజాగా రాఘవరెడ్డి ఇంట్లో దొంగలు పడి 70 తులాల బంగారం, రూ. 7 లక్షల నగదు దోచుకెళ్లిన ఘటన పోలీసులకు సవాలుగా మారింది. పోలీసులు ఈ కేసు విషయమై ఏ మేరకు సక్సెస్ అవుతారో వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

## వీరాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



జనత న్యూస్ బెజ్జంకి : సంక్షేమ పథకాల అమలుకు మండలంలోని వీరాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా వీరాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు గాండ్ల లక్ష్మయ్య, ఆవుసుల నరసింహ చారి లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇండ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి లు మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టుగా వీరాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వీరాపూర్ గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల పెల్లి తిరుపతి గౌడ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రావుల సందీప్, కాంగ్రెస్ నాయకులు భైర సంతోష్, మిట్టపల్లి చెన్నారెడ్డి, చుక్క సమీకృత్, చుక్క హరీష్, మిట్టపల్లి బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ రెడ్డి, రమణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, రేవోజు భాస్కరాచారి, సురేష్, శంకర్, మల్లేష్, తిరన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యవర్గ సమావేశానికి తరలిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు




జనత న్యూస్ బెజ్జంకి : హైదరాబాద్ డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో సోమవారం జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి బెజ్జంకి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వడ్లూరి పరుశరాములు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యవర్గ సమావేశానికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, తాడిశెట్టి భూమయ్య, చింత కింది పరుశరాములు, కనగండ్ల తిరుపతి, మహంకాళి ఉపేందర్, బోనగిరి శేషు, బోనగిరి చంద్రం, మహంకాళి స్వామి తదితరులు వెళ్లారు.

## బెజ్జంకి ఫ్యాక్స్ సందర్శనకు వచ్చిన నాబార్డ్ బృందం



జనత న్యూస్ బెజ్జంకి : నాబార్డ్ బృందం సోమవారం బెజ్జంకి మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమును సందర్శించి పనితీరును పరిశీలించి కితాబ్ ఇచ్చారు. ఈ సందర్భంగా బృందం ప్రతినిధులు మండలంలో సాగు వివరాలను, సంస్థ రైతులకు ఇచ్చిన రుణాలను, పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పిఎసిఎస్ రైతులకు ఇస్తున్న సూచనలను, సలహాలను సూచిస్తూ పంట మార్పిడి పై, చిరుధాన్య పంటల ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఫ్యాక్స్ కు సూచించారు. మరోపక్క సంస్థ ఆధ్వర్యంలో గాదె రాజు అనే ఖాతాదారునికి హార్వెస్టర్ కొనుగోలుకు 21.60 లక్షల దీర్ఘకాలిక లోను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు, వైస్ చైర్మన్ బండి రమేష్, నాబార్డ్ బృందం బి. రమేష్ బాబు, సి.వి హరిహయన్, మేనేజర్ నిధి తివారి, ఆర్యన్ సక్సేనా, కే.కామేశ్వరరావు, జయ ప్రకాష్, దిలీప్ చంద్ర, కేడీసీసీ డీజీఎం సత్య ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, తిరుపతి రెడ్డి, బెజ్జంకి నరేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, బాల నర్సు, రాజేశం, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ దుర్గ ప్రసాద్, సీఈవో శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

## కరీంనగర్ హెడ్ పోస్టాఫీసులో ఘనంగా ఫిలేటెలీ ఎగ్జిబిషన్...



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ హెడ్ పోస్టాఫీసులో సోమవారం కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ కె.శివాజీ ఆధ్వర్యంలో ఫిలేటెలీ ఎగ్జిబిషన్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ తాహేర్ జీ (ఫిలేటెలిస్ట్) స్థానిక లెజెండ్ స్కూల్ విద్యార్థులకు ఫిలేటెలీ, అకౌంట్స్, స్టాంప్స్ సేకరణ, మైస్టాంప్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ ఎగ్జిబిషన్ లో పోస్టుమాస్టర్ తిరుపతి, పోస్టల్ ఇన్స్పెక్టర్లు అశోక్, చంద్రమోహన్, శ్రీనివాస్, ఐసో టీమ్ వ్యవస్థాపకులు ఘనశ్యామ్ ఓర్ఝూ పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న విద్యార్థులు అమూల్యమైన సమాచారం ఇచ్చిన పోస్టల్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

**48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్**

**ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు**

**బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం.**

**ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్,జనతా న్యూస్: ఈ నెల 27న జరిగే మెదక్ –నిజామాబాదు –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటన లో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## ఏఆర్వోలు సమన్వయంతో పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి**



**కరీంనగర్,జనతా న్యూస్:** మెదక్ –నిజామాబాద్–కరీంనగర్– ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సహా 15 జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ ఎన్నికల పరిశీలకులు బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ ఉన్న అన్ని జిల్లాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ మొదలు... తుది ఫలితాలు వెల్లడి వరకు అందుబాటులో ఉంటూ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ రోజున అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ హాజరు అయిన రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆయన దృష్టికి పలు వివరాలు తీసుకుని వచ్చారు. 15 జిల్లాల పరిధిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సుల రిసెప్షన్ కేంద్రం కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ కి పంపించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా పోలైన ఓట్ల బ్యాలెట్ బాక్సులను కూడా కరీంనగర్ లోని కౌంటింగ్ కేంద్రానికి తరలిస్తామని అన్నారు. జిల్లాల వారీగా, గ్రాడ్యుయేట్, టీచర్స్ వారీగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, బ్యాలెట్ బాక్సులు సంబంధిత కౌంటర్లలో స్వీకరిస్తామని పేర్కొన్నారు.

ప్రతి పోలింగ్ స్టేషన్ కి సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో కౌంటింగ్ సెంటర్ సిద్ధం చేశామని, సుమారు 23 టేబుల్ లలో గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ప్రత్యేక బాక్సులను తయారు చేయించామని, ఇదివరకే రెండు దఫాలుగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని అన్నారు. ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నందు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.



## "ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి"

- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల,జనతా న్యూస్: ఈనెల 24 నుండి మార్చి 1వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "ఫైనాన్షియల్ లిటరసీ - ఉమెన్స్ ప్రాస్పరిటి (ఆర్థిక అక్షరాస్యత - మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహించనున్న నేపథ్యంలో ఈరోజు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మధు సూదన్ తో కలిసి కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని, రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలను నివారించడానికి మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

### ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు



కరీంనగర్,జనతా న్యూస్: ఈనెల 27న జరిగే మెదక్ - నిజామాబాద్ -కరీంనగర్ - ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఇన్నోవేషన్ పార్కులో పలు యూనిట్లతో ఎస్ ఎచ్ జి మహిళలకి ఉపాధి : జిల్లా కలెక్టరు ఎం. మను చౌదరి



సిద్ధిపేట ,జనతా న్యూస్: స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేయడానికి హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టరు ఎం. మను చౌదరి తెలిపారు.

సోమవారం కోహెడ మండలంలోని సముద్రాల గ్రామ రైతు వేదికకు సమీపంలో సుమారు 11 ఎకరాల భూ విస్తీర్ణంలో హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటు కొరకు ముందస్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హైదరాబాదులోని ఐటీ హబ్ కొన్ని స్టార్టప్ కంపెనీలు హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్కులో పలు యూనిట్లలో ఇక్కడ స్థాపించి స్థానిక ఎస్ ఎచ్ జి మహిళలకి ఉపాధి అందించనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ నిర్మాణ పనులు ఐటీ హబ్ ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ వారి అధ్వర్యంలో లో అతి త్వరలో నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ పార్క్ లో జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్లేట్స్, ప్లాస్టిక్ వేస్ట్ తో టైల్స్ ఇటుకల తయారీ, ప్లాస్టిక్ రహిత వాటర్ బాటిల్ తయారీ ఇతరత్రా పరిశ్రమలు నెలకొల్పి స్థానిక ఎస్ ఎచ్ జి మహిళలకి ఉపాధి అందించడం తో పాటు తయారి వస్తువులకు వ్యాపార లావాదేవిలు సైతం చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పార్క్ కోసం విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళిక రూపొందించి ఎస్టిమేట్ ప్రిపేర్ చేసి కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏ ఈ కి తెలిపారు. నీటి కొరకు బోరు బావులు తవ్వించాలని నీటి పడని ఎడల మిషన్ భగీరథ పైప్ లైన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కాగానే భూమి పూజ చేసి పార్క్ పనులు మొదలు పెట్టాలని సూచించారు. భూ సమస్యలు ఎదురైతే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, అడిషనల్ డిఆర్డిఓ మదుసుదన్, ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ ప్రతినిధి అక్షయ్, తహశీల్దార్ సురేఖ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి

### తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రులు కీలక పాత్ర

### నరేందర్ రెడ్డి గెలిస్తేనే సమస్యలు పరిష్కారం

### కరీంనగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి



కరీంనగర్,జనతా న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేందర్ రెడ్డికి మీరిచ్చే ఒక్క అవకాశం.. తెలంగాణ విద్యావ్యవస్థలో మార్పుకు ముందడుగన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్ పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు.

**ఏమీ చేయలేదని మాపై దుష్ప్రచారం.. "**

కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు. చేసింది చాలు.. ఇక ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్లో మార్పు రాలేదు. ఫామ్ హౌస్లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. పదేళ్లపాటు ఏమీ చేయని భారాస నేతలు.. ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారు. ఏడాదిలోనే మేం ఏమీ చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. పదేళ్లపాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. గత ప్రభుత్వం పదేళ్లపాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదు. మా ప్రభుత్వం రాగానే వాటిని పూర్తిచేశాం.

**నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు..**

చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశాం. క్రికెటర్ సిరాజ్ కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చాం..పారా అథ్లెట్ వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి ఇంటిస్థలం తో పాటు 25లక్షల నగదు అంద జేశారు..

**- కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్ల వడ్డీ**

26.50లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ




చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్కు ఓటు వేయండి. మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం.

కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనజీతాలు రాలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రాహుల్గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తిచేశాం. వందేళు గా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించాం" అని రేవంత్ అన్నారు. తెలంగాణలో మోదీ ఉద్యోగాలు ఇచ్చింది ఇద్దరికే.. తెలంగాణలో 8 మంది భాజపా ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుంచి వారు సాధించిందేటని సీఎం రేవంత్రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడ్డాక 55వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాలలో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు.

"11 ఏళ్ల మోదీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారు? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు?2014, 2019 ఎన్నికల ప్రచారంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని చెప్పారు. ఆ లెక్కన 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణలో రెండు ఉ ద్యోగాలు మాత్రమే ఇచ్చారు. ఒకటి కిషన్రెడ్డికి.. మరొకటి బండి సంజయ్కు. వీరికి కాకుండా ఇంకెవరికైనా ఇచ్చారా? ఇన్ని వేలమందికి ఉద్యోగాలు ఇవ్వని భాజపాకు ఓటు అడిగే హక్కు ఎక్కడిది?

మా ప్రభుత్వం వచ్చాక మొత్తం 55,163 మందికి ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామకపత్రాలు అందజేశాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు టెట్ నిర్వహించాం. 11 వేల మంది టీచర్ల నియామకం చేపట్టాం. పోలీసుశాఖలో 15 వేల మందికి ఉ ద్యోగాలు ఇచ్చాం. 6వేలకు పైగా పారామెడికల్ సిబ్బందిని నియమించాం. నేను చెప్పింది అబద్ధమైతే మాకు ఓటు వేయొద్దు. నిజమని నమ్మితే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి

గొర్రెల స్కామ్, ఫార్ములా ఈ-రేసు కేసులు పెడితే.. పేపర్లన్నింటినీ ఈడీ తీసుకెళ్లింది. ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకుని లోక్సభఎన్నికల్లో భాజా ప్రభాకర్రావు, కేసులో నిందితులుగా ఉన్న మంత్రి బండి సంజయ్ ఎందుకు భారత్కు రప్పించడం లేదు? వాళ్లని మన దేశానికి రప్పించండి.. ట్యాపింగ్ కేసులో ఏం చేయాలో మేం అది చేస్తాం. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అడ్డంగా పడుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి, ఈటల కలిసి రాష్ట్రం అభివృద్ధి కాకుండా కుట్రలు చేస్తున్నారు. హైటెక్ సిటీ కట్టింది మేమే. ఫ్యూచర్ సిటీ కట్టేది కూడా మేమే" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.




## మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన సీఎం

కరీంనగర్,జనతా న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కరీంనగర్ ఎస్సారార్ కళాశాల మైదానంలో జరిగిన నిర్వహించిన పట్టభద్రుల సంకల్ప సభ అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్ఎండీ కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఎంకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వాగతం పలికారు. సీఎం వెంట ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మకుమార్, పెద్దపల్లి, చొప్పదండి, జగిత్యాల, రామగుండం శాసనసభ్యులు సీహెచ్ విజయరమణారావు, మేడిపల్లి సత్యం, డాక్టర్ సంజయ్ కుమార్, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, మాజీ ఎమ్మెల్సీ తానిపర్తి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీలు పురమల్ల శ్రీనివాస్, వొడితెల ప్రణవ్ రావు ఉన్నారు.

# సదరం మరింత సులభతరం

### 21 రకాల కేటాగిరీలను చేర్చిన కేంద్రం

### వచ్చే నెల నుంచి ధరఖాస్తులు చేసుకునే అవకాశం

జగిత్యాల,జనతా న్యూస్:సదరం సేవలు మరింత సులభం కానున్నాయి. మీ సేవ కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకొని వేచిచూసే భాధలు దూరం కానున్నాయి. స్వయంగా దివ్యాంగులే ధరఖాస్తు చేసుకునేలా కేంద్రం కొత్తగా యూనిక్ డిసెబిలిటీ ఐ.డీ (యూడీఐడీ) పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ పోర్టల్ లో సదరం సర్టిఫికేట్ లేనివారు కొత్తగా ధరఖాస్తు చేసుకోవచ్చు. సమగ్ర వివరాలతో పాటు ఫాస్ పోర్ట్ సైజ్ పోటో, సంతకం ఆధార్ లేదా మరేదైనా గుర్తింపు కార్డును అప్ లోడ్ చేయాల్సి వస్తుంది. అనంతరం సదరం శిబిరం జరిగే స్థలాన్ని ఎంపిక చేసుకొని అప్లికేషన్ సబ్మిట్ చేస్తే సరిపోతుంది. ఆ ధరఖాస్తును అధికారులు పరిశీలించి సదరం క్యాంపునకు ఎప్పుడు హాజరు కావాలనే వివరాలను ధరఖాస్తుదారుని మొబైల్ ఫోన్ కు పంపుతారు. శిబిరంలో సంబంధిత వైద్య నిపుణులు మెడికల్ రిపోర్టులను పరిశీలించి వైకల్యాన్ని నిర్ధారిస్తారు కాగా ధరఖాస్తు ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే అవకాశం కూడా పోర్టల్ లో ఉంది. అయితే పోర్టల్ ను సిద్దం చేసిన ప్రభుత్వం ప్రస్తుతం ట్రయల్ నిర్వహిస్తోంది.

**స్మార్ట్ గా సదరం సర్టిఫికేట్ :**

సదరం సర్టిఫికేట్లు ఇప్పటివరకు ఎ4 పేపర్ లో జారీ అయ్యేవి. ఇకమీదట స్మార్ట్ కార్డు రూపంలో ఇవ్వనున్నారు. కార్డుపై ఐ.డి నెంబర్ లతో పాటు లబ్ధిదారుని పోటో, పేరు, వైకల్య రకం, వైకల్య శాతం వివరాలు ఉంటాయి. స్మార్ట్ కార్డును పోస్ట్ ద్వారా ఇంటికే పంపుతారు. ఇప్పటికే సదరం సర్టిఫికేట్ ఉన్న వారికి కూడా స్మార్ట్ కార్డులను జారీ చేస్తున్నారు.

**పెరిగిన సేవలు:**

ఇప్పటి వరకు మీ సేవ కేంద్రాల్లో సదరం స్లాట్ నమోదు చేసుకునేందుకు కేవలం ఐదు రకాల కేటగిరీల వారికే అవకాశం ఉండేది. ఇప్పుడు కేంద్రం కొత్తగా రూపొందించిన యూడీఐడీ




పోర్టల్ లో మొత్తం 21 రకాల కేటగిరీలను చేర్చింది. ఇందులో ప్రధానంగా తలసేమియా, ఆటిజం, యాసిడ్ భాదితులు, న్యూరో సంబంధిత బాధితులు కూడా సదరం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చు.

**దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు :**

దివ్యాంగులకు వైకల్య శాతం తెలియజేసేందుకు జారీచేస్తున్న సదరం దృవపత్రాల స్థానంలో కొత్తగా యూడీఐడీ (యూనిక్ డిసేబిలిటీ కార్డు) జారీ చేయనున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఇవి అందుబాటులో ఉండగా మన రాష్ట్రంలో మార్చి నెల నుంచి అమల్లోకి తెస్తున్నారు. ఇప్పటికే ఈ కార్డులను కొందరు పొందుతుండగా ఇక నుంచి సదరం శిబిరానికి వచ్చే దివ్యాంగులందరికీ అందజేయనున్నారు.



వైకల్య శాతం ఆధారంగా నిర్ధారిత రంగుల్లో జారీచేస్తారు. ఒక్కసారి వస్తే పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పటి వరకు ఇస్తున్న సదరం దృవపత్రాలు ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే పని చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లో వీటిని పరిగణలోకి తీసుకోవడం లేదు. రైళ్లు, బస్సుల్లో రాయితీతో పాటు దివ్యాంగులకు సంబంధించి అన్ని సౌకర్యాలు పొందచ్చు.

**డిజిటల్ సంతకాలు :**

దివ్యాంగులు ఎప్పటిలాగే జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి హాజరు కావాల్సి ఉంటుంది. ఇందుకోసం మీ-సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. గతంలో మాదిరిగానే పరీక్షల అనంతరం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేస్తారు. దివ్యాంగుల పూర్తి సమాచారం వైకల్య శాతం వైద్యుల లాగిన్ కు చేరుతుంది. ఒకసారి వివరాలు అన్ని సరిగా ఉన్నాయో లేదో అని సరిచూసుకొని అప్లోడ్ కొట్టగానే కార్డు మంజూరవుతుంది. కార్డును జారీచేసే వారి సంతకం డిజిటల్ లో ఉంటుంది. ఇవి నేరుగా పోస్ట్ ద్వారా వస్తాయి. ఒకసారి వైకల్య శాతం నమోదు చేస్తే వాటిని పెంచడం తగ్గించడం ఉండదు. దాని ప్రకారమే ప్రభుత్వం ఫించన్ ను మంజూరు చేస్తుంది. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లో చేస్తారు. పొరపాట్లకు ఆస్కారం ఉండదు. ఈ విషయమై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి, జగిత్యాల యం.రఘువరన్ మాట్లాడుతూ దీనిపై పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు రావాల్సి ఉందన్నారు. శాశ్వత ప్రాతి పదికన జారీ చేసే యూడీఐడీ కార్డు దేశం మొత్తం పనిచేస్తుందని వెల్లడించారు.



# పాక్‌తో ఆటంటే.. 'విరాట్' రూపమే

అసలే ఛేజింగ్.. ఆపై పాకిస్థాన్.. విరాట్ విశ్వరూప ప్రదర్శనకు ఇంతకంటే మంచి టైమింగ్ ఉంటుందా..? తన బలహీనతగా మారిన ట్రేడ్‌మార్క్ షాట్‌ను సరిచేసుకొని మరీ పాక్ బౌలర్లను ఓ పద్ధతిగా చితకబాదాడు. స్లో పాయిజన్‌లా.. సింగిల్స్, డబుల్స్‌తో దాయాది నుంచి మ్యాచ్‌ను లాగేసుకొన్నాడు. కింగ్ ఈ క్లాస్ ఇన్నింగ్స్‌తో క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూపులకు తెరదించాడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఛాంపియన్స్ ట్రోఫీలో డిఫరెంట్ విరాట్ ఆడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు పేలవమైన ఫామ్‌తో విరాట్ తీవ్ర నిస్పృహలో ఉన్నాడు. ఆడిన ఏకైక రంజీ మ్యాచ్‌లో కూడా ఓ రైల్వేస్ బౌలర్ అతడిని క్లీన్‌బౌల్డ్ చేశాడంటే అర్థం చేసుకోవచ్చు. ఇక విమర్శకులు కూడా తరచూ చేసే రిటైర్మెంట్ ప్రచారాన్ని మరోసారి ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చారు. దీనికితోడు ట్రేడ్ మార్క్ షాట్ కవర్‌డ్రైవ్ అతడి ఔట్లకు ప్రధాన కారణంగా మారింది. మరోవైపు బౌలర్లు ఫిఫ్త్ స్టంప్‌కు గురిపెట్టి అతడిని తరచూ బోల్తా కొట్టించేవారు. ఉపఖండంలో ఎదిగిన విరాట్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో అవస్థలు పడుతున్నాడనే అపవాదు మూటగట్టుకొన్నాడు. ఇక ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మాత్రం ఓ అర్ధశతకం బాది నేను సిద్ధమవుతున్నా అనే సంకేతాలు పంపాడు.

## అలుపెరగని వేటగాడు..

సాధారణంగా ఛేజింగ్ అంటే జట్లపై ఒత్తిడి ఉంటుంది. కానీ, విరాట్ దీనికి పూర్తిగా భిన్నం. లక్ష్యాన్ని వేటాడుతూ పరుగుల వరద పారించడం అతడి స్టైల్. తన కెరీర్‌లో 158 ఇన్నింగ్స్‌ల్లో ఛేజింగ్ చేశాడు. దాదాపు 7,975 పరుగులు ఈ క్రమంలో సాధించినవే. అంతేకాదు.. అతడు 27 శతకాలు.. 41 అర్ధశతకాలను కూడా ఆ సమయంలోనే పూర్తి చేశాడు. కెరీర్ బ్యాటింగ్ సగటు 58 కాగా.. ఛేజింగ్‌లో మాత్రం 64గా ఉంది. ఈ గణాంకాలు లక్ష్యసాధనలో విరాట్ ఎంతటి ప్రమాదకారో చెబుతున్నాయి. ఇక విరాట్ సెంచరీ అంటే జట్టు విజయం దాదాపు ఖాయం. ఈ విషయాన్ని అతడి గణంకాలే చెబుతున్నాయి. 51 శతకాలు సాధించగా.. వాటిల్లో 43 సార్లు భారత్ విజయం సాధించగా.. ఒకసారి ఫలితం తేలలేదు. కేవలం ఏడు శతకాలు సాధించిన సమయంలో ఓటమిని చవిచూసింది.

## దాయాదితో పోరు అంటే చాలు..

ఇక పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటే చాలు.. కింగ్ ఓ యుద్ధానికి సిద్ధమైనట్లు సాధన చేస్తాడు. తాజాగా జరిగిన మ్యాచ్‌కు ముందు దుబాయ్‌లో కూడా నెట్స్‌కు అందరికంటే రెండు మూడు గంటల ముందే వచ్చి సుదీర్ఘంగా ప్రాక్టీస్‌లో గడిపాడు. ఆ ఫలాన్ని మ్యాచ్‌లో అందుకొన్నాడు. ఇక విరాట్ మ్యాచ్ పరిస్థితులను అంచనా వేయడంలో దిట్ట. తాజా మ్యాచ్‌లో కూడా రోహిత్ తర్వాత మరో వికెట్ వెంటనే కోల్పోకుండా.. మెల్లగా స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ.. టాప్‌గేర్‌లోకి వెళ్లాడు. శతకం కోసం 46 సింగిల్స్.. 13 డబుల్స్ చేశాడంటే మైదానంలో ఎంత చురుగ్గా కదిలాడో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో పాక్ ఆటగాళ్లు ఎంత కవ్వించినా.. తన సహనాన్ని కోల్పోకుండా స్థిమితంగా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఇది విరాట్ అసలైన స్టైల్‌కు పూర్తిగా భిన్నం. పాక్‌పై తన కెరీర్‌లో కింగ్ మొత్తం 17 వన్డేలు ఆడాడు. వాటిల్లో 4 శతకాలు, రెండు అర్ధశతకాలున్నాయి. దాయాదిపై 2015 నుంచి ఆడిన 8 మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు, 2 అర్ధశతకాలు ఉన్నాయి. ఇక పొట్టి ఫార్మాట్‌లో కూడా అతడికి పాక్‌పై ఘనమైన రికార్డే ఉంది. 11 మ్యాచ్‌ల్లో ఐదు అర్ధ శతకాలు, 70 సగటుతో ఏకంగా 492 పరుగులు చేశాడు. రెండేళ్ల క్రితం మెల్‌బోర్న్‌లో టీ20 ప్రపంచకప్‌లో ఆ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఓటమి కోరల నుంచి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. పాక్‌తో జరిగే సమరం విషయంలో ఫ్యాన్స్ భావోద్వేగాలు అతడికి బాగా తెలుసు. అంతేకాదు.. ఇటీవల విరాట్ కవర్‌డ్రైవ్ కొడితే వికెట్ కోల్పోతున్నాడంటూ జరిగిన ప్రచారానికి ఈ మ్యాచ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టాడు. హారిస్ రవూఫ్ ఈ మ్యాచ్‌లో విరాట్‌ను ఊరించేలా ఆఫ్‌స్టంప్ బయటకు బంతిని వేశాడు. కోహ్లీ తన ట్రేడ్‌మార్క్ కవర్ డ్రైవ్‌తో దానిని బౌండరీ లైన్ దాటించాడు. కొద్దిసేపటి తర్వాత మరోసారి కవర్ డ్రైవ్‌తో బౌండరీకి చేర్చాడు. 'కింగ్ కవర్ డ్రైవ్ ఈజ్ బ్యాక్' అనే బలమైన సంకేతాలను క్రికెట్ ప్రపంచానికి పంపాడు. ఫామ్ తాత్కాలికమని.. క్లాస్ శాశ్వతమని మరోసారి చెప్పాడు.



# ఫామ్‌లో లేడన్నారు.. కానీ సత్తా చాటాడు..

### కోహ్లీపై రిజ్వాన్ ప్రశంసలు

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ఫలితంతో భారత్ దాదాపు సెమీస్ బెర్తు ఖరారు చేసుకోగా.. పాక్ ఇంటిముఖం పట్టినట్లే. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న విరాట్ కోహ్లీ (100) మేటి ఇన్నింగ్స్ ఆడి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. కోహ్లీ చక్కని కవర్‌డ్రైవ్ షాట్లతో అలరించాడు. దీంతో విరాట్‌పై మాజీ భారత ఆటగాళ్లతోపాటు ఇతర దేశాల మాజీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత్‌తో మ్యాచ్ ముగిసిన అనంతరం పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు. ఈసందర్భంగా కోహ్లీ ఆడిన తీరును మెచ్చుకున్నాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి ఎంతో ప్రయత్నించామని.. కానీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను తమ నుంచి లాగేసుకున్నాడని పేర్కొన్నాడు. 'విరాట్ కోహ్లీ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం. కానీ, సునాయాసంగా పరుగులు రాబట్టి మా నుంచి మ్యాచ్‌ని లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే. కోహ్లీ ఫామ్‌లో లేడని అందరూ అన్నారు. కానీ, పెద్ద మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు' అని రిజ్వాన్ వివరించాడు.

# ఇంటర్నెట్‌లో అనుష్క రియాక్షన్ వైరల్



ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం నమోదు చేసింది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు. విరాట్ మళ్లీ ఫామ్ అందుకోవడంతో అభిమానులు జోష్‌లో ఉన్నారు. ఈ క్రమంలోనే తన సతీమణి, నటి అనుష్క శర్మ కూడా కింగ్ సెంచరీపై ఆనందం వ్యక్తం చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఫొటో షేర్ చేసింది. ఇండో-పాక్ మ్యాచ్‌ను ఇంటి నుంచే వీక్షించిన అనుష్క, టీవీలో విరాట్ సెంచరీ సంబరాలను ఫొటో తీసి షేర్ చేసింది. దానికి 'లవ్', 'హైఫై' ఎమోజీలను జత చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఇక సెంచరీ చేసిన తర్వాత కోహ్లీ తన మెడలోని గొలుసుకున్న వెడ్డింగ్ రింగ్‌ను ముద్దాడాడు. అనుష్కకు సందేశమిచ్చేలా కెమెరాకు విజయసంకేతం చూపించాడు. ప్రస్తుతం అనుష్క పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో విరాట్ అద్భుత ఇన్నింగ్స్‌ను పాకిస్థాన్ కెప్టెన్ రిజ్వాన్ ప్రశంసించాడు. తమ నుంచి కోహ్లీ మ్యాచ్ లాగేసుకున్నాడని అన్నాడు. 'విరాట్ హార్డ్ వర్క్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ మ్యాచ్ కోసం అతను చాలా కష్టపడి ఉంటాడు. చాలా ఈజీగా బంతిని బాదేశాడు. విరాట్‌ను ఔట్ చేయడానికి చాలా ప్రయత్నించాం. మేం అతడికి పరుగులు ఇవ్వొద్దనుకున్నాం' 'కానీ, సునాయసంగా పరుగులు చేస్తూ మా నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. కోహ్లీ ఫిట్‌నెస్ లెవల్, అతను కష్టపడిన తీరును కచ్చితంగా మెచ్చుకుంటాను. ఎందుకంటే అతను క్రికెటర్. మేమూ క్రికెటర్లమే. కోహ్లీ ఫామ్‌లో లేడని అందరూ అన్నారు. కానీ, పెద్ద మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాడు' అని మ్యాచ్ అనంతరం రిజ్వాన్ పేర్కొన్నాడు. కాగా, ఈ మ్యాచ్‌లో విరాట్ 100 (116 బంతుల్లో) అదరగొట్టాడు. విరాట్‌కు వన్డేల్ల ఇది 52వ సెంచరీ కాగా, ఓవరాల్‌గా 82వ అంతర్జాతీయ శతకం. ఈ లిస్ట్‌లో విరాట్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ (100 సెంచరీలు) ఒక్కడే ముందున్నాడు. ఈ మ్యాచ్?లోనే విరాట్ మరో ఘనత సాధించాడు.

# పాండ్యా వాచ్ ఖరీదు రూ.7 కోట్లు



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఫిబ్రవరి 23న దుబాయ్‌లో భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 8 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్ సందర్భంగా, హార్దిక్ ఒక ప్రత్యేకమైన, ఖరీదైన వాచ్ ధరించి కనిపించాడు. దానికి సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ గడియారం ఖరీదు కోట్లలో ఉంటుందని చెబుతున్నారు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా పాకిస్తాన్‌తో ధరించిన వాచ్ రిచర్డ్ మిల్లె రాసిన రాఫెల్ నాదల్ స్కెలిటన్ డయల్ ఎడిషన్. మీడియా నివేదికల ప్రకారం, ఈ గడియారం ధర భారతీయ రూపాయలలో దాదాపు రూ.7 కోట్లు. హార్దిక్ పాండ్యా ఇంత ఖరీదైన వాచ్ ధరించడం ఇదే మొదటిసారి కాదు. మ్యాచ్ సమయంలో హార్దిక్ ఈ వాచ్ ధరించి కనిపించగానే, అభిమానులు దాని ధర తెలుసుకోవాలని ఆసక్తిగా చూశారు. హార్దిక్ పాండ్యా తన విలాసవంతమైన జీవనశైలికి, ఖరీదైన గడియారాల పట్ల మక్కువ చూపిస్తాడని తెలిసిందే. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా దగ్గర చాలా లగ్జరీ వాచీలు కూడా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో, పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. పాక్ జట్టు ప్రారంభం చాలా సాధారణంగా ఉంది. రిజ్వాన్, సౌద్ షకీల్ భాగస్వామ్యం పాకిస్తాన్‌ను 200 దాటించింది. భారత బౌలర్లు అద్భుతంగా రాణించి మొత్తం పాకిస్తాన్ జట్టును 241 పరుగులకే ఆలౌట్ చేశారు.



# బాబర్ అజామ్ కాదు.. విరాట్ కోహ్లీ అసలైన కింగ్

### పాక్ మాజీ కెప్టెన్ మహ్మద్ హఫీజ్

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో పాక్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ (23) తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. అతను హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో వికెట్ కీపర్ కేఎల్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈనేపథ్యంలో బాబర్ అజామ్‌పై ఆ దేశ మాజీ కెప్టెన్ మహ్మద్ హఫీజ్ విమర్శలు గుప్పించాడు. భారత్‌పై బాబర్ అజామ్ ఇప్పటివరకు ఆడిన ఒక్క మ్యాచ్‌లోనూ పాక్ జట్టు గెలవలేదని, సోషల్ మీడియాలో మాత్రం అతనికి అనవసరమైన హైప్ ఇస్తున్నారని వ్యాఖ్యానించాడు. పీఆర్ ఏజెన్సీలపై కూడా హఫీజ్ విమర్శలు చేశాడు. ఎవరినైనా 'కింగ్' అని పిలవాలంటే అందుకు బాబర్ అజామ్ అర్హుడు కాదని.. దానికి విరాట్ కోహ్లీ అర్హుడని హఫీజ్ పేర్కొన్నాడు. పాక్‌పై కోహ్లీ (100లి) సెంచరీ బాది జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం హఫీజ్ మాట్లాడుతూ కోహ్లీని బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని కొనియాడాడు. కోహ్లీ ప్రపంచవ్యాప్తంగా పరుగులు సాధించాడని, 'కింగ్' అని పిలవడానికి అర్హుడని చెప్పాడు. 'విరాట్ హైస్టేజ్ పెర్ఫార్మర్. అతను పెద్ద మ్యాచ్‌ల్లో మంచి ప్రదర్శన చేస్తాడు. భారత్... పాకిస్థాన్‌తో ఆడినప్పుడల్లా ఆ మ్యాచ్‌లలో మీకు స్టార్‌గా మారే అవకాశం వస్తుంది. షోయబ్ మాలిక్ భారత్‌పై బాగా బౌలింగ్ చేశాడు. అక్కడే అతను స్టార్ అయ్యాడు. షాహిద్ ఆఫ్రిది భారత్‌పై సిక్సర్లు బాది స్టార్ అయ్యాడు. విరాట్ కోహ్లీ ఇలాంటి సందర్భాల కోసం వేచిచేస్తూ, వాటిని సద్వినియోగం చేసుకొంటాడు. అతను పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉంటాడు. 'నేను భారత్ కోసం మ్యాచ్ గెలుస్తాను. నేను ఆడటమే కాదు, నా దేశం కోసం మ్యాచ్ గెలుస్తాను' అని అనుకుంటాడు. అందుకే అతను ప్రపంచంలోనే గొప్ప బ్యాటర్. 'కింగ్' అని పిలవడానికి విరాట్ కోహ్లీ అర్హుడు. బాబర్ అజామ్ కాదు. కోహ్లీ ప్రదర్శన చూడండి. అతను ప్రపంచవ్యాప్తంగా బాగా ఆడాడు. పీఆర్‌ని నియమించి కింగ్‌గా మారలేదు' అని మహ్మద్ హఫీజ్ వివరించాడు.

# బంగ్లాదేశ్‌పై న్యూజిలాండ్ విజయం

### సెమీస్ బెర్త్ ఖరారు




ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్ సెమీస్ దిశగా దూసుకెళ్లింది. బంగ్లాదేశ్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 237 పరుగుల లక్ష్యాన్ని 46.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. రచిన్ రవీంద్ర 112 (105) సెంచరీతో ఆకట్టుకున్నాడు. లేథమ్ 55(76) పరుగులు సాధించి రనౌట్‌గా వెనుదిరిగాడు. ఫిలిప్స్ 21 (28), బ్రేస్‌వెల్ 11 (13) నాటౌట్‌గా నిలిచారు. కాన్వే 30(45), విలియమ్సన్ 5(4) పరుగులు చేయగా.. విల్ యంగ్ డకౌట్ అయ్యాడు. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్, నహీద్ రాణా, ముస్తాఫిజుర్ రెహ్మాన్, రిషాద్ హొస్సేన్‌లు ఒక్కో వికెట్ తీశారు. న్యూజిలాండ్ విజయంతో.. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు సెమీస్ రేసు నుంచి నిష్క్రమించాయి. దీంతో గ్రూపు - ఎ నుంచి భారత్, న్యూజిలాండ్ జట్లు సెమీస్‌కు చేరాయి. ముందుగా.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో(77), జాకెర్ అలీ (45), రిషాద్ హొస్సేన్ (26), తంజిద్ హసన్ (24) సహా మిగిలిన ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యారు. దీంతో మొత్తంగా మోహదీ హసన్ మిరాజ్ (13), టస్కిన్ అహ్మద్ (10), తౌహిద్ (7), ముష్ఫికర్ రహీమ్ (2), మహ్మదుల్లా (4) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. దీంతో 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. 237 పరుగుల లక్ష్య ఛేదనలో బ్యాటింగ్ వచ్చిన కివీస్ ప్లేయర్లలో కాన్వే(30), రచిన్ రవీంద్ర(112), టామ్ లాథమ్(55), గ్లెన్ ఫిలిప్స్(21)లు అత్యంత కీలకమైన మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి జట్టుకు విజయాన్ని అందించారు. దీంతో కివీస్ సునాయాసంగా సెమీస్‌కు చేరింది.

# భారత డ్రెస్సింగ్ రూంలో సందడి చేసిన ధావన్..



భారత ఆటగాళ్లలో జోష్ నింపేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ వన్డే వరల్డ్ కప్-2023 నుంచి ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమంగా ఫీల్డింగ్ చేసిన ప్లేయర్‌కు బెస్ట్ ఫీల్డర్ అవార్డు ఇస్తున్నది. చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆ ఆనవాయితీని కొనసాగిస్తున్నది. పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు సంబంధించి బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అక్షర్ పటేల్‌ను వరించింది. అక్షర్‌తోపాటు జడేజా, శ్రేయస్ అయ్యర్ కూడా అవార్డు కోసం పోటీ పడ్డారు. కానీ, అక్షర్ అవార్డు గెలిచినట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ప్రకటించాడు. అక్షర్‌కు బెస్ట్ ఫీల్డర్ అవార్డును భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ అందజేశాడు. డ్రెస్సింగ్ రూం వీడియోను బీసీసీఐ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. పాక్‌తో మ్యాచ్‌లో అక్షర్ అద్భుతంగా ఫీల్డింగ్ చేశాడు. ఒక్క వికెట్ తీయడంతోపాటు ఒక క్యాచ్, రెండు రనౌట్‌లు చేశాడు. ఇమామ్ ఉల్ హక్‌ను డైరెక్ట్ త్రోతో రనౌట్ చేయడం మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది.






## ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో

# ఊర్వశీ రౌతేలా ప్రత్యేక పాత్ర

### మొన్న బాబాయ్.. నేడు అబ్బాయ్‌తో నటన

గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'తో పాటు 'ఏజెంట్', 'బ్రో' , 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు. ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహరాజ్'లో నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్ట్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మాస్ మూవీలో ఎన్టీయార్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తోంది. అలానే మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. వచ్చే యేడాది జనవరి 9న రాబోతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. విశేషం ఏమంటే... 'వాల్తేర్ వీరయ్య, డాకు మహారాజ్' తర్వాత ఊర్వశీ రౌతేలాకు ఇది మూడో సంక్రాంతి మూవీ అవుతుంది.



## బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత : కంగనా

డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెడ్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. ముక్కుసూటిగా మాట్లాడడంతో బాలీవుడ్ పెద్దలు ఆమెను దూరం పెట్టారు. ఆమెకు అవకాశాలు రాకుండా అడ్డుకున్నారు. దీంతో తనే నిర్మాతగా మారి సినిమాలను నిర్మిస్తుంది. ఇప్పుడు బీజేపీ పార్టీలో చేరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ లోని మండి నుంచి ఆమె ఎంపిగా పోటీ చేసి ఘన విజయం సాధించింది. తాజాగా బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది కంగనా. బాలీవుడ్ సినిమాల్లో వివాహబంధాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆమె అన్నారు. అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో స్త్రీల విలువను తగ్గించే సందర్భాలెన్నో చూశాను అని కంగనా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

## రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

## ప్రభాస్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com